05ATP26_05ATP26.qxd 26-03-2025 PM 11:27 Page 1



## పోషణ పడాయి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

- సిడిపిఓ షాజిదా బేగం



పోషణ పడాయి కార్యక్రమం దృశ్యం

**యాడికి, మార్చి 26 ప్రభాతవార్త**

మండల పరిధి రాయలచెరువు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ యందు బుధవారం సిడిపిఓ షాజిదా బేగం ఆధ్వర్యంలో అంగ న్వాడి కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. అందులో భాగంగా పోషణ పడాయి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవలసి నదిగా అవగాహన కల్పించాలని వారు సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారుల తో మంచి పోషణతో పాటు విలువలతో కూడిన విద్యను అందిం చాలని ఆమె అన్నారు. అంగన్వాడి కార్యకర్తలకు పోషణ పడాయి కార్య క్రమంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ఆరేళ్లలోపు చిన్నారులకు అంగన్వాడి కార్యకర్తలు మంచి పోషణ, ఆహారం, విలువలు శిక్షణతో కూడిన విద్యను అందించాలన్నారు. చిన్నా రులు మానసికంగా, శారీరకంగా, సామాజికంగా ఎదిగేందుకు పోషకాహారం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. అనంతరం పోషక ఆహారంపై వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు శంషాద్ బేగం, రామలక్ష్మమ్మ, విజయకుమారి నారాయణమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈకేవైసీ గడువును పెంచండి

- జనసేన తాడిపత్రి ఇన్చార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి



మాట్లాడుతున్న శ్రీకాంత్ రెడ్డి

**తాడపత్రి టౌన్ ప్రభాతవార్త**

దూర ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఈకేవైసీ గడువును పొడిగించాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కదిరి శ్రీకాంత్ రెడ్డి అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు. బుధవారము స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుదారులు ప్రతి ఒక్కరు రేషన్ షాపులలో ఈకేవైసీ చేయించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా ఈనెల 30వ తేదీ లోపల ఈకేవైసీ చేయించుకోవాలని ప్రభుత్వం ఆదేశించడంతో రేషన్ కార్డుదారులు సకాలంలో ఈకేవైసీ చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరో నాలుగు రోజులు మాత్రమే సమయం ఉండడంతో రేషన్ కార్డుదారులు, ముఖ్యంగా ఉపాధి నిమిత్తం బయట ప్రాంతాల్లో ఉంటున్న వలస కూలీలు, విద్యాభ్యాస నిమిత్తం వివిధ పాఠశాలలు, కాలేజీలలో ఉంటున్న విద్యార్థులు సకాలంలో తమ స్వగ్రామాలకు వచ్చి ఈకేవైసీ చేయించుకోవడానికి అవకాశం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక ప్రభుత్వం తక్షణమే కార్డుదారుల సంక్షేమం దృష్ట్యా మరో నెల రోజులపాటు గడువును పెంచి రేషన్ కార్డుదారులందరూ ఈకేవైసీ చేయించుకునే అవకాశం కల్పించాల్సి న అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వానికి తెలియజేశారు. కావున అధికారులు క్షేత్రస్థాయిన పరిశీలించి ఈకేవైసీ గడువును పెంచి రేషన్ కార్డుదారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

జనసేన మండల కన్వీనర్ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**యాడికి,మార్చి 26 ప్రభాతవార్త**



ఇఫ్తార్ విందు దృశ్యం

పవిత్రరంజాన్ మాసంలో ఎంతో నిష్ఠగా ఉపవాస ముంటున్న ముస్లిం సోదరులకు స్థానిక జామియా మసీదు నందు జనసేన మండల కమిటీ నాయకులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్ సూచనల మేరకు మండల నాయకులు ఏర్పాటు చేసిన ఈ విందు కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మరియు జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు ఎంతో పవిత్రంగా ఉంటూ అల్లా మార్గంలో రంజాన్ మాసం గడుపుకునే ముస్లిం సోదరులకు ఆత్మీయ విందు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు రంజాన్ మాసంలో కఠిన ఉపవాసముంటున్న ముస్లిం సోదరుల కోరికలు ఫలించాలన్నారు కులమతాలకు అతీతంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా ప్రార్థనలు చేయాలని ముస్లిం పెద్దలను కోరడం జరిగిందన్నారు విందులో పాల్గొన్న సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు జాకీర్ హుస్సేన్ ప్రధాన కార్యదర్శులు పప్పు వెంకటేష్ మధుఅచారి గుండ్లశివ అల్లా ఓబయ్య బాబు శివకుమార్ సోమరాజేష్ నాగభూషణ్ మణి మరియు జనసైనికులు పాల్గొన్నారు

## నేడు రుద్రంపేట, కురుకుంటలో ఆధార్ సెంటర్ ఏర్పాటు

- కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శి యు. హిదయతుల్లా

**అనంతపురం రూరల్, మార్చి 26, ప్రభాతవార్త**



యు.హిదయతుల్లా

అనంత రూరల్ మండలం లోని , రుద్రంపేట, కురుకుంట పంచాయితీలోని గ్రామ సచివాలయాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆధార్ సెంటర్లో ఏర్పా టు చేయ దం జరుగుతుందని సౌకర్యాలను గ్రామ ప్రజ లందరు సద్వినియోగం చేసుకోవా లని కక్కల పల్లి క్లస్టర్ గ్రేడ్1 పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు గ్రామ పంచాయి తీలో నివాసించే ప్రజలు నూతన ఆధార్‌కార్డు నమోదుతో పాటు పేర్లు, చేర్పులు, మార్పుల కోసం గురువారం రుద్రంపేట సచివాలయం 3లో, అదే విధంగా కురుకుంట సచివాలయంలో ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున గ్రామ ప్రజలు ఈ అవకాశంను వినియోగించుకుని అధిక మంది తల్లులు వారి చిన్న పిల్లలకు నూతన ఆధార్ కార్డు తీయించుకోవడంతో పాటు అనేక మంది వారి అడ్రస్. పేర్లలో చేర్పులు, మార్పులు కి చేసుకోవాలని అయన కోరారు.

## కనపడని చలివేంద్ర కేంద్రాలు

**నంబులపూలకుంట, మార్చి 26 ప్రభాతవార్త**

ఎండలు మండిపోతున్నాయి ప్రజలు బయటికి రావాలంటే జంకుతున్నారు. మండల కేంద్రం వివిధ కార్యక్రమాలు పనులు నిమిత్తం మండల పరిధి నుంచి వచ్చే ప్రజల కోసం మంచినీటి దాహం తీర్చే చలివేంద్ర కేంద్రాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో, బస్సు స్టాప్ ప్రాంతాలలో మండల నాయకులు అధికారులు దాతల సహాయంతో మంచినీటి చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు విషయంలో మండలంలో ఎక్కడ కనపడలేదు. ఇప్పటికైనా సేవా గుణం మనసుతో స్పందించి ఎండలు మండిపోతున్న ఇలాంటి సమయంలో దాతలు సహాయంతో లేక అధికారులైన ప్రజలకి చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు, వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రజలు కోరుతున్నారు.

## నేడు ఉపాధ్యక్షుడి ఎన్నిక

**యల్లనూరు, మార్చి 26 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు ఉపాధ్యక్షుడి ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ వాసుదేవరెడ్డి తెలిపారు కావున ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు హాజరుకావాలని ఎంపిడిఓ తెలిపారు.

## తెదేపా కార్యకర్త ఆవుల వెంకటేష్‌కి ఏమ్మెల్యే అభినందనలు



వెంకటేష్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే

**ఆమడగూరు, మార్చి 26 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన ఆవుల వెంకటేష్ మన టిడిపి యాప్ ద్వారా విస్తృత సేవలు అందిస్తూ, పార్టీ కార్యక్రమాలను విస్తృత ప్రచారం చేస్తున్నందుకు గాను,తన సేవలను గుర్తించి కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి టిడిపి ఫ్లాగ్ ను స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు ఆవుల వెంకటేష్ కు అందించి అభినందించారు. పార్టీ కి నా సేవలను గుర్తించి జ్ఞాపకం అందజేయడం చాలా సంతోషంగా ఉందని టిడిపి పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గారికి పుట్టపర్తి శాసన సభ్యురాలు శ్రీమతి పల్లె సింధూర రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూతెలుగుదేశం పార్టీకి నా వంతుఎల్ల ప్పుడు బడుగు బలహీన వర్గాల కోసం పార్టీ అభివృద్ధికి అన్ని విధాలుగా వారి ఆధ్వర్యంలో ప్రతి ఒక కార్యక్రమంలో ముందుంటానని మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఆవుల వెంకటేష్ పేర్కొన్నారు.

## ఈ కేవైసీ త్వరగా పూర్తి చేయండి

- సి ఎస్ డి టి రమాదేవి



సి ఎస్ డి టి రమాదేవి

**అమడగూరు,మార్చి 26 ప్రభాతవార్త**

అమడుగూరు మండల పరిధిలోని చౌక ధాన్యపు డిపో డీలర్లు ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఈ కేవైసీ పూర్తి చేయాలని ఎవరైనా నిర్లక్ష్యం చేసిఈ 3 రోజులలో కంప్లీట్ చేయకపోతే కార్డు లబ్ధిదారులకు నెక్ట్ నెల నుండి రేషన్ వస్తుందో రాదో కూడా తెలియదని , వారు అందురు మీ షాప్ ల దగ్గరికి వచ్చి నిలబడి అడిగితే మీకు సమస్యలు ఎలా ఉంటాయి చెప్పండి, ఎందుకంటే థంబ్ వేపించే వెసులుబాటు, తహశీల్దార్ కార్యాలయం లో లేదు, కనుక గవర్నమెంట్ అది మీకు అవకాశం కల్పించింది ఈ పిఓఎస్ లో వేయడానికి, అందుబాటులో లేని వారికి షాప్ పరిధిలో అలాంటివారు సచివాలయం లో అప్డేట్ చేసుకోమన్నారు, నేను 20 రోజులుగా ప్రతి రోజూ చెప్తున్నాను, మీరు మీ కార్డుదారులకు అందుబాటులో ఉండి పని పూర్తి చేయాలి, మన మండలం చాలా చిన్నది ఎప్పుడో పూర్తి కావాలి అలాంటిది ఇంకా పెండింగ్ ఉంచుతున్నారు చివరికి మీరు ప్రతి ఒక్కరికీ సమాధానం ఇవ్వాల్సి ఉంటాది కనుక మీ గ్రామంలో మీరే సమస్యను పరిష్కరించుకోవాలి ప్రతి ఒక్కరూ అతి తొందరగా సమయాన్ని వృధా చేయకుండా ఈకేవైసీ పూర్తిచేయాలని తెలియచేశారు.

## రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు తప్పనిసరి

**నంబులపూలకుంట, మార్చి 26 ప్రభాతవార్త**



మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వర్ రెడ్డి

ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన విశిష్ట గుర్తింపు సంఖ్యను రైతులందరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఎన్పిగుంట, ధనియన్‌చెరువు, వెలిచలమల, గౌకనపల్లి, మరికొమ్మదిన్నె, రైతుసేవా కేంద్రాలను ఆయన బుధవారం పరిశీలించి త్వరితగతిన ఈనెల చివరికి 100 పిఎం కిసాన్ లబ్ధి చేకూరిన రైతులందరికీ ఏపీ.ఎఫ్.ఆర్ రిజిస్ట్రేషన్ చేయించాలని సేవా సిబ్బందికి తెలియజేశారు. మండలంలో 6228 మంది రైతులు ఉండగా వారిలో 4977 మంది రైతులు మాత్రమే విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకున్నారని తెలిపారు. మిగిలిన 1251 మంది రైతులకు మీరు విశిష్ట గుర్తింపు సంఖ్యను తప్పనిసరిగా నమోదు చేయాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి ఆదేశించారు. రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవడం వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి పీఎం కిసాన్, అన్నాధాత సుఖీభవ, ఇన్పుట్ సబ్సిడీ,ఇన్సూరెన్స్, వ్యవసాయ యాంత్రీకరణ మొదలగు పథకాల లబ్ధిని పొందవచ్చునని వారు తెలియజేశారు. అలాగే రబి 2025 సంబంధించి ఈ పంట నమోదు చేసిన రైతులందరి తుది జాబితాను రైతు సేవ కేంద్రంలో ప్రదర్శించి సోషల్ ఆడిట్, గ్రామసభ నిర్వహించాలని ఆదేశించారు.

## గుండెపోటుతో వైయస్సార్సీపీ నాయకుడు బోయ లింగమయ్య మృతి



గుండెపోటుతో మృతి చెందిన బోయలింగమయ్య

**అనంతపురం రూరల్, మార్చి 26 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామ సర్పంచ్ ప్రశాంత్ కుమార్ తండ్రి బోయ లింగమయ్య బుధవారం గుండె పోటు తో మృతి చెందారు. బోయ లింగమయ్య మృతి చెందిన విషయాన్ని రూరల్ మండలంలోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, పలువురు ఆయన నివాసానికి వెళ్లి ఆయన పార్టీ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుకూరు గ్రామ ప్రజలు, వైఎస్ఆర్సిపి ఒక మంచి నాయకుడిని కోల్పోవడం జరిగిందన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన్నారు.

## అనంతరూరల్ లో చలివేంద్రం ఏర్పాటు




అనంత రూరల్ పంచాయతీలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, మార్చి 26 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రూరల్ గ్రామ పంచాయితీలో సర్పంచ్ ఉదయ శంకర్, కార్యదర్శి శ్రీధర్ రావు సచివాల సిబ్బందితో కలసి చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు తీవ్రత ఎక్కువ గా కావడం తో వీటీ వలన గ్రామ నుంచి నగరానికి పోయే ప్రజల దాహంతో ఇబ్బంది పడకుండా జేఎన్టీయూ సమీపంలోని మెయిన్ రోడ్ లో చలి వేంద్రంను ఏర్పాటు చేసి ప్రజలకు నిత్యం తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది. ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయకు అర్హత సాధించిన వశిష్ట విద్యార్థులు

**ఓబుళదేవరచెరువు, మార్చి 26, ప్రభాతవార్త**



కార్తీక్



ధార్మిక

స్థానిక వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన కార్తీక్, ధార్మికలు నవోదయ పాఠశాలలో ప్రవేశానికి అర్హత సాధిం చారు. బుధవారం పాఠ శాలలో కరస్పాం డెంట్ పిట్టా శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ నవోదయ ప్రవేశ పరీక్షల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు కార్తీక్ ఐదవ తరగతి, ధార్మిక తొమ్మిదవ తరగతి నవోదయ పాఠశాలలో ప్రవేశం పొందినందకు సంతోషిస్తున్నా మన్నారు. ఉపాధ్యాయ బృందం ఎంతో శ్రమించి విద్యారు ్ధలకు అర్హనిసలు పాఠాలు బోధించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నానన్నారు. అయితే వీరితో పాటు మరికొంత మంది విద్యార్థులు నవోదయకు ఎంపిక అవుతరాని ఆశించామన్నారు. ఈ ఫలితంతోనే సంతృప్తి పడకుండా భవిష్యత్తులో మరింత కష్టపడి అన్ని పోటీ పరీక్షలకు తమ విద్యార్థులను అన్ని రంగాల్లో అగ్ర స్థానంలో నిలిపేందుకు కృషిచేస్తామన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే తమ ఆశయంగా ముందుకు వెళతా మన్నారు. ఇందుకోసం ప్రత్యేక శిక్షకులతో ప్రత్యేక తరగతులను సైతం నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం కార్తీక్, ధార్మికలను అభినందించి బహు మతలు ప్రధానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గంగాద్రి, ఉపాధ్యా యులు నరేంద్రవర్మ, మోహన్‌రెడ్డి, సోమరాజు, పవిత్ర పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారినా... విద్యుత్ బాదుడు ఆగదా...



విద్యుత్ షాకులు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

**ఓబుళదేవరచెరువు, మార్చి 26, ప్రభాతవార్త**

జగన్ బాదుడుకు ప్రజలు వైసిపిని ఇంటికి పంపినా ఎన్డీయే సర్కార్ అధికారంలోకి వచ్చినా ప్రజలకు విద్యుత్ బాదుడు ఆగలేదని సిపిఎం నాయకులు యద్దేవా చేశారు. బుధవారం మండల కేంద్రంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు వివి రమణ తదితరులు విద్యుత్ షాక్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... యన్డీయే ప్రభుత్వం అన్ని స్లాబ్‌లపై విపరీతంగా విద్యుత్ ధరలు పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ చట్టానికి సవరణలు చేపట్టి తద్వారా ప్రమాదకర సంస ్కరణలను తీసుకువచ్చి ప్రైవేటీకరణ చేసేందుకు యతి ్నస్తోందన్నారు. వైసిపి ప్రభుత్వంలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించటాన్ని టిడిపి నాయకులు ఎక్కడికక్కడ అడ్డుకున్న విషయం మరచిపోయి ఇప్పుడు మోటార్లకు మీటర్లు అమర్చుతున్నా చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజలపై భారం తగ్గించి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. అన్ని రకాల విద్యుత్ సర్ చార్జీలు, ట్రూఅప్ చార్జీలు తగ్గించాలన్నారు. మీరు ఇలాగే వ్యవహరిస్తే వైసిపికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కుళ్లాయప్ప, రామాంజి, అంజి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగిన ఆధార్ సెంటర్ నిర్వహణ



రాచానపల్లిలో ఆధార్ సెంటర్ నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం లోని రుద్రంపేట సచివాలయం 2, కక్కలపల్లి కాలనీ సచివాలయం 2, కక్కలపల్లి రూరల్, రాచనాపల్లి సచివాలయం నాలుగు గ్రామ పంచాయితీలోని సచివాలయాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెండో రోజు ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్ర సౌకర్యాలను గ్రామ ప్రజలందరు సద్వినియోగం చేసుకుని ప్రజలు నూతన ఆధార్ కార్డు నమోదు తో పాటు పేర్లు, చేర్పులు,మార్పుల కోసం ఆధార్ సెంటర్లను ప్రజలు ఈ అవకాశంనువినియోగించుకుని అధిక మంది తల్లులు వారి చిన్న పిల్లలకు నూతన ఆధార్ కార్డు తీయించుకోవడం తో పాటు, అనేక మంది వారి అడ్రస్. పేర్లలో చేర్పులు,మార్పులు చేసుకోవడం జరిగిందన్నారు. పంచాయతీ కార్యదర్శులు యు. హిదయతుల్లా, మహమ్మద్ రఫీ తెలిపారు

## 29న జరిగే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సమావేశానికి సభ్యులు హాజరుకండి

**కూడేరు, మార్చి 26 ప్రభాతవార్త**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సర్వసభ్య సమావేశం ఈ నెల 29వ తేదీన ఉదయం పది గంటలకు ఆసంఘం కార్యాలయంలో నిర్వహించబడునని కావున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని సభ్యులు హాజరు కావాలని పర్సన్ ఇన్చార్జి కె.బాలాజీ, సీఈఓ వై రామాంజనేయులు తెలిపారు. ఈ సమావేశము చాలా ప్రాముఖ్యత కలిగిన సమావేశమని, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టం 1964నకు చట్ట సవరణ చేసి ఉన్నందున దీనిని అనుసరించి సంఘం బైలాకు చట్ట సవరణ చేయవలసి ఉన్నదని కనుక సంఘంలోని సభ్యులందరూ తప్పక హాజరు కావాలని ప్రకటనలో తెలియజేశారు.

## కార్మికుల పొట్టకొట్టిన కూటమి ప్రభుత్వం

- ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి
- వైసిపిట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి

**అనంతపురం సిటీ, మార్చి 26 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల కార్మికుల పొట్టకొడుతోందని, వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ వైసిపి పాలనలో కార్మికుల సంక్షేమానికి అత్యధిక ఉరపాధాన్యత ఇచ్చారన్నారు. ఆటో కార్మికులను ఆదుకునేందుకు ప్రతియేటా రూ.10వేలు ఆర్థిక సాయాన్ని వైసిపి పాలనలో అందించారన్నారు. అదే విధంగా చేతివృత్తి కార్మికులకు, అన్ని వర్గాల కార్మికులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా వైసిపి పాలనలో నేరుగా లబ్ది చేకూరిందన్నారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే కార్మికులకు గుర్తింపు సాయాన్ని ఇస్తామని, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 10 నెలల కాలంలో ఏ ఒక్క కార్మిక వర్గానికి న్యాయం చేయకపోవడంతో నేడు కార్మికులు వలసలు పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్మికుల పక్షపాతి వైసిపి అని, వైసిపి ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ వేడుకలు ఈ నెల 28న జిల్లా వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరు కానున్నారని, అన్ని నియోజకవర్గాల సమన్వయ కర్తలు, పార్టీల నేతలు, అన్ని వర్గాల కార్మిక శ్రేణులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ట్రేడ్ యూనియన్ నగరాధ్యక్షులు మార్కెట్ ఖాజా, కార్పొరేటర్ సంపంగి రామాంజినేయులు, శింగనమల, ఉరవకొండ నియోజకవర్గాల అధ్యక్షులు వెంకటనారాయణరెడ్డి, గంగాధర్, సీనియర్ నేతలు కొర్రపాడు హుస్సేన్‌పీరా, విశ్వనాథ్‌రెడ్డిలతోపాటు సంగమేష్, మణి పాల్గొన్నారు.

## ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా



రంజాన్‌తోఫాను అందజేస్తున్న టిడిపి నాయకులు

**అనంతపురం అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త**

ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు 18వ డివిజన్ టిడిపి నాయకులు ముస్తక్‌అహ్మద్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. అనంతపురం నగరంలోని 18వ వార్డులో గుల్జార్ పేట్‌లో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ ఆదేశాల మేరకు 18 వార్డు టిడిపి నాయకులు ముస్తాక్‌అహ్మద్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లింలు పండుగను ఆనందంగా జరుపుకోవాలనే రంజాన్ తోఫాను పంపిణీ చేశామన్నారు. కీర్తిశేషులు రాళ్లపల్లి సులోచన జ్ఞాపకార్థం నిరుపేద ముస్లింలకు అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశంపార్టీ యువ నాయకులు సుందర్, శ్రీధర్, మైనార్టీ నాయకులు ఫిరోజ్ అహ్మద్, 12 వార్డ్ కార్పొరేటర్ జన బలం బాబా హాజరై రంజాన్‌తోఫాను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో భక్తి శ్రద్ధలతో నమాజులను నిర్వహించడం, అలాగే జకాత్ ద్వారా పేదలకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా పేదవారు కూడా పండుగను జరుపుకోవాలని ఉద్దేశంతో రంజాన్‌తోఫా అందజేశామన్నారు. అలాగే గుల్జర్ పెట్ వాసి ప్రమాదవశాస్తూ మరణించిన కుటుంబానికి దగ్గుపాటి బ్రదర్స్ జగన్నాథ్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఆటోహార్బ్ దాదు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తరిమెల సులోచనమ్మ మృతి పట్ల అనంత సంతాపం



నివాళులు అర్పిస్తున్న అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, మార్చి 26 ప్రభాతవార్త**

మాజీ ఎడిసిసి బ్యాంకు చైర్మన్ తరిమెల కోనారెడ్డి సతీమణి తరిమెల సులోచనమ్మ మృతి పట్ల వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. తరిమెల సులోచనమ్మ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నగరంలోని వారి నివాసానికి వెళ్లి తరిమెల సులోచనమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబీకులను పరామర్శించారు.

## చిన్న పట్టణాలకు విస్తరిస్తున్న అమెజాన్ ఫ్రెష్

**అనంతపురం కల్చరల్, మార్చి 26 ప్రభాతవార్త**

అమెజాన్ ఇండియా అమెజాన్ ఫ్రెష్ యొక్క గణనీయమైన విస్తరణను ప్రకటించింది. దీని పూర్తి బాస్కెట్ కిరాణా సరుకుల సేవలు ఎప్పుడు దేశవ్యాప్తంగా 170 నగరాలు పట్టణాలలో విస్తరించాయి. త్వరలో అనంతతోపాటు గోరఖ్ పూర్, చిత్తూరు, అంబాల, విజయవాడ ఇంకా ఎన్నో పట్టణాలకు అమేజాన్ ఫ్రెష్ యొక్క విస్తరణ అంటే మరింతమంది కస్టమర్లు ఇప్పుడు అమేజాన్ ఫ్రెష్ విక్రేతలు, బ్యాంక్ భాగస్వాముల నుండి గొప్ప ఆదాలు, ఉత్తేజభరితమైన డీల్స్‌ను ఆనందిస్తూనే తమ వారపు, నెలవారీ కిరాణా బాస్కెట్లను రూపొందించుకోవడం అని అర్థం. ఈ విస్తరణ అనేది భారతదేశం వ్యాప్తంగా ఉన్న కస్టమర్ల కోసం ఆన్ లైన్ కిరాణా షాపింగ్ అనుభవాన్ని పూర్తిగా మార్చడానికి సిద్ధంగా ఉందని నిర్వాహకులు ప్రకటించారు.

## రామగిరిలో టెన్షన్..టెన్షన్...

- టిడిపి, వైసిపి వర్గాల మధ్య ఘర్షణ
- స్వయంగా రంగంలో దిగిన జిల్లా ఎస్పీ రత్న

**అనంతపురం, మార్చి 26, ప్రభాత వార్త బ్యూరో**

శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద బుధవారం ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఈ నెల 27వ తేదీ జరగబోయే ఎంపీపీ ఎన్నికల నేపథ్యంలో వైసీపీ, టీడీపీ వర్గీయుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. రామగిరి మండలంలో మొత్తం 10 ఎంపీటీసీ స్థానాలు ఉండగా వైఎస్సార్సీపీ8, టీడీపీ1 ఒక్క స్థానంలో విజయం సాధించగా ఒక్క స్థానం ఖాళీగా ఉంది. ప్రస్తుతం ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో విప్ జారీ చేసేందుకు వైసీపీ నాయకులు అక్కడికి చేరుకోగా టీడీపీ నాయకులతో వాగ్వాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తింది. ఈ క్రమంలో వైసీపీ నాయకుల వాహనం ధ్వంసమైంది. అయితే పోలీసులు వీరందరికీ సర్ది చెప్పి పంపారు. ప్రస్తుతం రామగిరి 144సెక్షన్ కొనసాగుతోంది.

ఈ నేపథ్యంలో శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి నేత, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని సోమందేపల్లి పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. రామగిరి ఎంపీడీఓ కార్యాలయం వద్ద వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఘర్షణ జరిగిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి రామగిరికి వస్తుండగా సోమందేపల్లి పోలీసులు అడ్డుకున్నారు. ఆయన రామగిరికి వెళ్తే శాంతి భద్రతల సమస్యలు వస్తాయని పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ప్రకాష్ రెడ్డి వినకపోవడంతో ఆయన్ని స్టేషన్ కు తరలించారు. పోలీసుల తీరుపై ప్రకాష్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మా వర్గీయులపై దాడి చేసి.. మళ్లీ నన్నే అడ్డుకుంటారా అంటూ ఫైర్ అయ్యారు..కాగా శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండల కేంద్రంలో ప్రస్తుతం పరిస్థితులు అదుపులో ఉన్నట్లు ఆ జిల్లా ఎస్పి రత్న తెలిపారు. రేపటి రోజు ఎంపీపీ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో వైసీపీ, టిడిపి నాయకులు ఇవాళ ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారన్నారు. అయితే వీరి మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకున్న వెంటనే పోలీసులు అప్రమత్తమై వారిని అక్కడి నుంచి పంపించి వేశారన్నారు. ప్రస్తుతం ఇరువర్గాల ఫిర్యాదులు మేరకు కేసులు నమోదు చేస్తున్నట్లు వివరించారు. వైసిపి నాయకుల వాహనాల్లో మారుణాయుధాలు ఉన్నాయన్న వాటిపై తమకు సమాచారం లేదని ఎస్పీ తెలిపారు.

06ATP27_06ATP27.qxd 26-03-2025 PM 10:31 Page 1



## వార్షిక రుణ, జీవనోపాదులపై శిక్షణ



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న పీడి నర్సయ్య

బత్తలపల్లి మార్చి 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో స్వయం సహాయక సంఘ సభ్యుల వార్షిక ఋణ, జీవనోపాదుల ప్రణాళిక 202526 పై బుధవారం 16 మండలాల డిఆర్డిఏ వెలుగు ఏపీఎం, సిసిలకు జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రాజేశ్వరి ఆధ్వర్యంలో శిక్షణ జరిగింది. దీనికి ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసయ్యా ముఖ్య అతిథి గా హాజరైయ్యారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రతి సంఘంసభ్యురాలివారీగా 202526 సంవత్సరం ఋణ



శిక్షణకు హాజరైన ఏపీఎంలు సీసీలు

ప్రణాళిక తయారు చేయాలి. వివో ఏ, సిసి, ఏపీఎం, ఏసిలు అందరూ వారి స్థాయి లో సరైన ఖచ్చితమైన సమాచారం వచ్చేలా చూడాలి. ఋణం ఎందుకోసం కావాలి, జీవనోపాదులకోసం ఐతే ఇలాంటి జీవనోపాధి కావాలి వినియోగం అవసరం ఐతే ఇలాంటి వినియోగం అవసరం అనే స్పష్టంగా తెలుసుకొని రాయాలి. సభ్యురాలు ఎవరైనా కుటుంబంలో చిన్నా పరిశ్రమ ఏర్పాటు అనగా పిఎంఎఫ్ఎంఈ, పిఎంఈజిపి, ఎంఎస్ఎంఈల ద్వారా, సభ్యురాలు ఏదైనా రంగంలో శిక్షణ కవాలని కోరుకుంటున్నారా అని చెప్పడం జరిగింది. ఈ శిక్షణలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఎస్హెచ్జి సభ్యులకు స్వయం సహాయక సంఘ సభ్యుల వార్సిక ఋణ మరియు జీవనోపాదుల ప్రణాళిక 202526 తయారు చేసి మొబైల్ యాప్ నందు ఎన్యూమరేటర్లద్వారా నమోదుచేపించాలి. ప్రతి5సంఘాలకు ఒక ఎన్యూమరేటర్ను ఎంపికచేయాలి. వీరు స్వయంసహాయక సంఘ సభ్యులయి 10 వ తరతగి వరకు చదివి ఆండ్రాయిడ్ మొబైల్ కలిగి యాక్టివ్ గా వున్న మహిళను ఎంపిక చేసి, వారికి మండల సమాఖ్య నందు శిక్షణ ఇవ్వాలి. ఐబి యాంకర్ పర్సన్ ఓబిలేషి, ఏరియా కోర్డినేటర్ డిపిఎం సత్యనారాయణ శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో మండల సమాఖ్య కార్యదర్శి కళావతి, కదిరి ఏరియా కోర్డినేటర్ వెంకటనారాయణ, ఓడిచెరువు ఏసి రవీంద్ర, బ్యాంక్ లింకేజీ యాంకర్ పర్సన్ రాజశేఖర్, రమణప్ప, 16 మండలాల ఏపీఎంలు ఎల్సిలు మరియు సిసి లు పాల్గొన్నారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న ఆలదపల్లి వైసీపీ నాయకులు

అమరాపురం మార్చి 26 ప్రభాతవార్త



టిడిపిలో చేరిన దృశ్యం

మండల పరిధి లోని ఆలదపల్లి గ్రామంలోని వైకాపా పార్టీ నాయకులు పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు మడకశిర తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో బుదవారం తెలుగు దేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలదపల్లి వైసీపీ నాయకులు వార్డు మెంబర్లు గోపాలప్ప, అజ్జన్న, వైకాపా నాయకులు డి. రంగస్వామి, నరసింహప్ప ,దేవరాజు, వారితోపాటు 20 కుటుంబాలు వైసిపి పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో మాజీ ఎమ్మెల్సీ సమక్షంలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జడ్పీటిసి స్వారక్క నరసింహమూర్తి, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మంజు తారక్ ,మాజీ సర్పంచ్ పాండురంగప్ప,డీలర్ తిప్పేస్వామి, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, పరమేశ్వరప్ప, రామచంద్రప్ప, తిప్పజ్జ, గోపాలప్ప,హనుమంతరాయ తదితర నాయకులు పాల్గొన్నారు.


## రేషన్ కార్డ్ లబ్ధిదారులందరూ ఈ నెలాఖరులోగా ఈ కేవైసీ చేయించుకోవాలి- సి ఎస్ డి టి శారద.

తాడిమర్రి మార్చి 26 (ప్రభాతవార్త)

మండల పరిధిలోరేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులు అందరూ ఈనెల 30వ తేదీలోగా తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని సి ఎస్ డి టి శారద తొలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈకేవైసీ పెండింగ్ ఉన్న వారి లిస్టు సంబంధిత స్టోరు డీలర్ దగ్గర అందుబాటులో ఉందని వెంటనే కార్డుదారులు వారి రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డు తీసుకువెళ్లి వారి స్టోర్ డీలర్ దగ్గరున్న లిస్టు లో పేరు చెక్ చేసుకొని అందులో పేరు ఉంటే వెంటనే థంబ్ వేసి ఈ కేవైసీ చేయించుకోవాలని తెలిపారు. ఈనెల 30 వ తేదీ లోపల ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి లేనిపక్షంలో వచ్చేనెల నుండి వారి బియ్యం కార్డు నుండి వారి పేరు తొలగించబడుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి

గుత్తి, మార్చి 26 ప్రభాతవార్త




మున్సిపల్ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

రానున్న మందు వేసవి దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ తాగునీరు ,డ్రైనేజీ, వీధిదీపాలు తదితర సమస్యలను పరిష్క రించాలని డిమాండ్చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరో పించారు. అనంతరం పలు అభివృద్ధి పనులపై సమావేశం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ సమావేశంలో కమీషనర్ జబ్బార్ మియా, వైస్ చైర్ పర్సన్ వరలక్ష్మి యాదవ్, కౌన్సిలర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ముస్లిం పేదలకు రంజాన్ తోఫా పంపిణీ

గుత్తి, మార్చి 26 ప్రభాతవార్త



రంజాన్ తోఫా అందచేస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ, మండలంలోని పేద ముస్లింలకు ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా రంజాన్ తోఫా పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం స్థానిక ఇలాహి షాదీ ఖానా లో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జబ్బార్ మియా చేతుల మీదుగా 240 మంది ముస్లిం కుటుంబాలకు మూడు లక్షల రూపాయల విలువైన నిత్యావసర వస్తువులను అందచేశారు. ప్రతి ప్యాకెట్లో 13 వస్తువులు అందచేశారు. ఈ కార్యక్రమంలో రఫిక్, రియాజ్, దస్తగిరి, అబూబకర్, మైనుద్దీన్, డిష్ అన్వర్, సికిందర్, మున్నా, మహమ్మద్, రియాజ్, అబ్దుల్ హై తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విధాన పరిషత్ కార్యాలయం ముందు సిపిఐ ఎంఎల్ ధర్నా

**ప్రభుత్వాసుపత్రి ఏఓ రాంప్రసాద్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్**

గుంతకల్లు మార్చి26, ప్రభాతవార్త



విధాన పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఏవోగా పనిచేసిన రాంప్రసాద్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ తాడేపల్లి లోని వైద్య విధాన పరిషత్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ ఆస్పత్రిలో పనిచేసే మహిళలను లైంగికంగా వేధిస్తూ,సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషించడం,అవినీతి అక్రమాలకు పాల్పడ్డారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న రాంప్రసాద్ పై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు.ఆసుపత్రి వాతావరణాన్ని కలుషితం చేసిన రాంప్రసాద్ పై రెండు సార్లు విచారణ పూర్తి అయినా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.ఉద్యోగాల నుండి తొలగిస్తానని కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు.రాంప్రసాద్ సెలవులను పొడగిస్తూ ఉన్నతాధికారులు ఆయనకు పరోక్షంగా సహకరిస్తున్నారన్నారు. బాధితులు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఏవో రాంప్రసాద్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వైద్య కమిషనర్ సిరి కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రఘునాథరెడ్డి,రామాంజనేయులు, సత్తార్,నారాయణ,రామదాస్ జానయ్య,సోమశేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను,ఖాళీ స్థలాల బకాయిల వడ్డీ పై 50 శాతం రాయితీ

**మార్చి నెలాఖరులోగా చెల్లించే వారందరికీ వర్తింపు**

**మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎర్రిస్వామి**

గుంతకల్లు, మార్చి 26 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని 202425 సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను,ఖాళీ స్థలాల బకాయిల వడ్డీపై 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎర్రిస్వామి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.మార్చి నెలాఖరులోపు ఒకే విడతలో చెల్లించే వారందరికీ రాయితీ వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆలదపల్లిలో సమృద్ధిగా త్రాగునీరు

**ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు**

అమరాపురం మార్చి 26 ప్రభాతవార్త



బోర్ వేస్తున్న దృశ్యం

మండల పరిధిలో ఆలధపల్లి గ్రామం నందు ప్రజలకు తీవ్రంగా త్రాగునీటి ఎద్దడి వేధిస్తుండడంతో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మంజు తారక్ జడ్పిటిసి స్వరక్కా నరసింహమూర్తి మాజీ సర్పంచ్ పాండురంగప్ప మాజీ సర్పంచ్ చంద్రప్ప తదితరులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణం బోర్ వెల్ వాహనాన్ని గ్రామానికి పంపడం జరిగిందన్నారు. గ్రామంలో త్రాగునీరు సమృద్ధిగా పడడంతో గ్రామ ప్రజలు మరియు మహిళలు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు గ్రామంలో త్రాగునీటి ఎద్దడి నివారణ కోసం కృషిచేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వేసవిలో గొర్రెలు, మేకల్లో మరణాలు జరుగకుండా సంరక్షణ అవసరం

**-పశుసంవర్ధకశాఖ ఉరవకొండ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్**

ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్

వేసవి కాలంలో తీవ్రమైన ఎండలవల్ల గొర్రెలు, మేకలు అధిక వేడి, తాపానికి గురై ఉత్పాదక శక్తి కోల్పోవడమే కాకుండా కొన్ని సందర్భాల్లో మరణించే అవకాశాలు ఉంటాయని ఆ పరిస్థితులను ఎదుర్కోవడానికి రైతులు సంరక్షణ చర్యలు పాటించాలని పశుసంవర్ధకశాఖ ఉరవకొండ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. వీలైనంత వరకు ఉదయం, సాయంత్రం మాత్రమే మేత కోసం బయటకు తీసుకెళ్లాలని, పశుగ్రాసం వసతి ఉండే షెడ్లలో, పాకల్లో మేపడం మంచిదన్నారు. పాకలు, కొట్టాలు లేనివారు చెట్ల నీడలలో గొర్రెలు, మేకలను ఉంచాలన్నారు. పాకలు, కొట్టాలు, షెడ్ల చుట్టు ప్రక్కల నీడనిచ్చే చెట్లను పెంచాలని, పగటి సమయాల్లో కొట్టాలు, షెడ్లకు గోనె సంచులు కట్టి తడపడంవల్లకాని, ఫ్యాన్లు, ఫాగర్స్ ఏర్పరుచుకొని ఉష్ణోగ్రతను తగ్గించి చల్లగా ఉండేలా చూసుకోవాలన్నారు. వీలైనంత ఎక్కువగా పచ్చిమేత అందించాలని, దాణా తడిపి ఇవ్వడం వలన గొర్రెలు, మేకలు బలహీన పడకుండా తొందరగా డీహైడ్రేషన్కు గురికాకుండా కాపాడచ్చన్నారు. ఖనిజ లవణ దాతు సుద్దలను గొర్రెలు, మేకలు నాకటానికి అందుబాటులో ఉంచడంవల్ల వడదెబ్బ బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు. తగినంత పరిశుభ్రమైన చల్లని తాగునీటిని అందుబాటులో ఉంచాలని, ప్రతి గొర్రె, మేకకు రోజుకు 3 నుంచి 7 లీటర్ల నీరు అవసరం అని డీడీ డాక్టర్ జి.వెంకటేష్ వివరించారు.

## ప్రజలకే ప్రథమ ప్రధాన్యత

**గుమ్మగట్ట ప్రజాదర్బార్ లో ప్రభుత్వ విప్ కాలవ.**

గుమ్మఘట్ట మార్చి 26 ప్రభాతవార్త

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు తొలి ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని గుమ్మగట్ట మండల కేంద్రంలోని ఐ కే పి భవన్లో బుధవారం కాలవ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. మండల వ్యాప్తంగా 60 మంది తమ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తమ సమస్యలు ఏకరవు పెట్టుకోడానికి తరలి వచ్చిన ప్రజల వినతులపై కాలవ ఎంతో ఆసక్తి కనబరిచారు. ప్రతి ఒక్కరితో ఆర్జీలు స్వీకరించడంతో పాటు వారితో సంభాషించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మంది భూ వివాదాలకు సంబంధించిన అంశాలపై విన్నవించారు. ఈ సందర్భంగా ఆర్జీ దారులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రజల ఆశీసులు, ఆకాంక్షలతో ఏర్పడిందన్నారు. వారిని బాగా చూసుకోడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. క్షేత్ర స్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు అందే ప్రతి సమస్యపై స్పందించేలా ప్రత్యేక కార్యాచరణ వ్యవస్థ చేపట్టిందన్నారు. ప్రధాన్యత క్రమంలో ప్రజాదర్బార్ ద్వారా అందే జిల్లా, రాష్ట్ర స్థాయి సమస్యలపై సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేల నుండి అందిన ఫిర్యాదులపై తీసుకొన్న చర్యల గురించి సంబంధిత శాఖల ద్వారా ఎమ్మెల్యేలకు సమగ్ర నివేదికలు అందిస్తారన్నారు. ఎమ్మెల్యే సంతకాలున్న అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు టిడిపి నాయకులు అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉరవకొండ మండల పరిషత్ వైస్ ఎంపీపీ-2 ఎన్నిక

**-ఈడిగ ప్రసాద్ పేరును ఖరారు చేసిన వైఎస్సార్సీపీ అదిష్టానం**

ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త



పార్టీ బలపర్చిన అభ్యర్థి వివరాలతోపాటు విప్ జారీ పత్రాలను ప్రిసైడింగ్ అధికారి ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్కు అందిస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు



వైస్ ఎంపీపీ-2 వైఎస్సార్సీపీ అభ్యర్థి ఈడిగ ప్రసాద్

ఉరవకొండ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు-2 ఎన్నిక గురువారం (నేడు) జరగనుంది. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి ఎన్నిక ప్రక్రియ మోదలవుతుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి, ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి బి.వి.రవిప్రసాద్ బుధవారం తెలిపారు. ఇందుకోసం అన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగా మండలంలో 23 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఇందులో వైఎస్సార్సీపీకు 20 మంది ఎంపీటీసీలు ఉండగా టీడీపీ ఇద్దరు ఎంపీటీసీలు, సీపీఐకు ఒక ఎంపీటీసీ ఉన్నారు. వైఎస్సార్సీపీ ఎంపీటీసీలలో పట్టణానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు హరిజన పెద్దక్క ఇదివరకే అనారోగ్యంతో మృతి చెందగా సీపీఐ సభ్యుడు జి.వన్నూరుసాబ్ వైఎస్సార్సీపీలో చేరడంతో ఆ పార్టీ బలం 20కు చేరింది. టీడీపీకు ఇద్దరు ఎంపీటీసీలు ఉండగా పెద్ద కౌకుంట్ల ఎంపీటీసీ సభ్యుడు కురుబ శ్రీనివాసులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ పార్టీ బలం ఒక ఎంపీటీసీగా ఉంది. వైఎస్సార్సీపీ అధిష్టానం వైస్ ఎంపీపీ-2గా పట్టణానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు ఈడిగ ప్రసాద్ పేరును ఖరారు చేయగా ఆయన ఎన్నిక లాంచనం కానుంది. మండల ప్రజా పరిషత్కు ప్రస్తుతం ఎంపీపీగా వైఎస్సార్సీపీకు చెందిన వెలిగొండ ఎంపీటీసీ సభ్యుడు ఎం.నరసింహులు ఉండగా వైస్ ఎంపీపీ-1గా రాకెట్ల ఎంపీటీసీ సభ్యుడు వై.శ్రీనాథ్రెడ్డి ఉన్నారు. వైఎస్సార్సీపీ అదిష్టానం ఖరారు చేసిన వైస్ ఎంపీపీ-2 అభ్యర్థి ఈడిగ ప్రసాద్తో కూడిన పత్రం ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదరి ్శ సజ్జల రామకృష్ణారెడ్డి ద్వారా పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డికు చేరగా ఆ లేఖతోపాటు పార్టీ ఎంపీటీసీలకు అదిష్టానం జారీ చేసిన విప్ లేఖను ఆ పార్టీ నాయకులు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారి బి.వి.రవిప్రసాద్కు అందజేశారు.

## తండ్రి మరణంలోనూ 10వ తరగతి పరీక్ష రాసిన రక్షిత..!

**-గొట్కూరువద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి మరణం**

**-అంత్యక్రియలు కూడా పూర్తీ కాకుండానే పరీక్షకు హాజరు**

ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త




పరీక్ష రాసి వస్తున్న విద్యార్థిని రక్షిత

తండ్రి మరణించిన పుట్టెడు దుఖఃలోనూ విద్యార్థిని రక్షిత బుధవారం 10వ తరగతి ఫిజికల్ సైన్సు పరీక్ష రాసింది. ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల గ్రామానికి చెందిన మదమంచి రాఘవేంద్ర మంగళవారం రాత్రి కూడేరు మండలం గొట్కూరు గ్రామంవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. తండ్రి మృతదేహం పోస్టు మార్టం నిమిత్తం అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించగా ఒకవైపు తండ్రి మృతదేహానికి శవ పరీక్షలు జరుగుతుండగా మరోవైపు ఆయన చిన్న కుమార్తె రక్షిత జిల్లా కేంద్రం అనంతపురంలోని కొవ్వూరువద్దగల నారాయణ పాఠశాలలో ఫిజికల్ సైన్సు పరీక్షకు హాజరైంది. పరీక్ష రాసిన అనంతరం కన్నీళ్లతో తండ్రి కడచూపుకోసం స్వగ్రామం రాకెట్లకుచేరుకొని తండ్రి మృతదేహంవద్ద బోరున విలపించడం అందరినీ కలిచివేసింది. రోడ్డుప్రమాదంలో మరణించిన మదమంచి రాఘవేంద్రకు భార్య లత ఇద్దరు కుమార్తెలు ఉండగా పెద్ద కుమార్తె ప్రణతి ఇంటర్ పరీక్షలు రాసింది. రెండో కుమార్తె రక్షిత మాంటిస్సోరి పాఠశాలలో 10వ తరగతి చదువుతోందని గ్రామస్థుల ద్వారా తెలిసింది. పెద్ద కుమార్తె ప్రణతిను అనంతపురంలో ఎంసెట్ కోచింగ్కు వదిలి ద్విచక్రవాహనంపై వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మదమంచి రాఘవేంద్ర అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే.

## పంటల పెరుగుదలకే కాదు, భూమి ఆరోగ్యానికి కూడా భూసార పరీక్షలు అవసరం

**పోలంపిలుస్తోంది కార్యక్రమంలో భూసార పరీక్షల ప్రాముఖ్యతపై చర్చ**

విడపనకల్లు మార్చి 26 ప్రభాతవార్త



భూసార పరీక్షల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

వ్యవసాయ రంగంలో ఆరోగ్య కరమైన భూమి పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య ఆధ్వర్యంలో పోలికి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూసార పరీక్షా కేంద్రం అనంతపురం సహాయ వ్యవసాయ సంచాలకులు రోజా పుష్పాలత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకుని, భూమిలోని పోషక స్థాయిని అంచనా వేసుకుని ఎరువులను వినియోగిస్తే, భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని" పేర్కొన్నారు. సేంద్రియ ఎరువుల వినియోగం పెంచితే భూమిలో కార్బన్ శాతం పెరిగి, నాణ్యమైన మరియు అధిక దిగుబడులు సాధించగలమని ఆమె వివరించారు. ఈ సందర్భంగా అనంతపురం భూసార పరీక్షా కేంద్రం వ్యవసాయ అధికారి ప్రతాప్ , "రైతులు భూసార పరీక్షల ద్వారా భూమిలో పోషక లోపాలను తెలుసుకుని, అవసరమైన ఎరువులను సమతుల్యతగా ఉపయోగిస్తే అధిక దిగుబడి సాధించవచ్చు" అని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షల ప్రాముఖ్యతను అర్థం చేసుకుని, దీన్ని తమ వ్యవసాయంలో అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాఘవేంద్ర, గ్రామ వ్యవసాయ సహాయకులు రమేష్ నాయక్, గ్రామ పెద్దలు, రైతులు తది తరులు పాల్గొన్నారు.

## ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు...!

ధర్మవరం,మార్చి 26(ప్రభాతవార్త)

పట్టణంలోని దుర్గా బార్ అండ్ రెస్టారెంట్లో ధర్మవరం మండలంలోని దర్మపురి గ్రామానికి చెందిన విష్ణు, మారుతిలు రావులచెరువుగ్రామానికి చెందిన మహేంద్ర అనే వ్యక్తి పై దాడి చేసిన ఘటనలో ఇరువురిపై కేసునమోదు చేపినట్టు వన్టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం విష్ణు,మారుతి, మహేంద్రలు రెస్టారెంట్లో చిన్న విషయంలోగొడవ పడి విష్ణు,మారుతిలు బీరు బాటిల్లో మహేంద్రపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దీంతో ఆయనను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మహేంద్ర పిర్యాదు మేరకు విష్ణు, మారుతిలపై కేసు నమోదుచేసినట్టు సీఐ తెలిపారు.

## అపార్ను సద్వినియోగం చేసుకోండి : ఏడి

అగళి, మార్చి 26 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న ఏడి, ఏఓ

మండల పరిధిలోని రైతు సేవా కేంద్రాల లో రైతు గుర్తింపు కార్డు ప్రక్రియ జరుగుతోందని, ఇప్పటి వరకు 65 శాతం మంది రైతులు మాత్రమే నమోదు చేసుకున్నారని, ఏడి, ఏఓ శేఖర్నాయక్ తెలిపారు. మిగిలిన రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ గుర్తింపును పొందిన తర్వాతనే వ్యవసాయ శాఖ నుంచి అందే లబ్ది పొందగలరని గుర్తింపు లేని యెడల ఈ వెసులుబాటు ఉండదని తెలిపారు. ఈ నమోదు కార్యక్రమం పూర్తి అయితే రైతులకు పిఎం కిసాన్, రైతు భరోసా, పంటల భీమా, నష్టపరిహారం, విపత్తులు సంభవించినప్పుడు ప్రభుత్వం అందించే సహకారం, వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, సబ్సిడి రుణాలు, ట్రాక్టర్లు, పిల్లర్లు, ఇలాంటివన్నీ, ఈ కార్డు నమోదు చేసుకుంటేనే ఉపయోగాలు ఉంటాయని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఎక్కడున్నా రైతు సేవా కేంద్రాలకు ఓటిపి ద్వారా సమాచారం అందిస్తే అపార్ నమోదు అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి కృష్ణమీనన్, ఏఓ శేఖర్నాయక్, ఏఈఓలు చంద్ర, వసంత, సాయి, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## దివ్యాంగ పిల్లలకు స్కీనింగ్, చేరికపై వ్యూహాలు : సిడిపిఓ

అగళి, మార్చి 26 ప్రభాతవార్త



అంగన్వాడీలకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అగళి ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ టీచర్లకు గత మూడు రోజులుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శిక్షణ కార్యక్రమం మూడు రోజులు జరిగింది. దివ్యాంగులకు స్క్రీనింగ్పై చేరికపై శిక్షణనిచ్చారు. చైతన్య, తిప్పేస్వామి అనేవారు దివ్యాంగ పిల్లలకు అవగాహన కల్పించారు. దివ్యాంగ పిల్లల కోసం అంగన్వాడీ ప్రోటోకాల్, చేరిక హక్కుపై సమూహచర్చ, స్క్రీనింగ్ షెడ్యూల్, కెస్టడీ, గ్రూప్ డిస్కర్షన్, వ్యూహాలు, గృహ సందర్శనాలు, సంరక్షకుల శిక్షణ, పిల్లల పెంపకం పద్ధతులపై సంరక్షకులపై అవగాహన 0-3సంవత్సరాల సంరక్షణ సమూహ చర్చ, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. 0-3 సంవత్సరాల పిల్లలు నవచేతన ప్రేరణ ద్వారా స్టిమ్యూలేషన్ ద్వారా 3-6 సంవత్సరాల పిల్లలకు ఆట పాటల ద్వారా నేర్చుకుంటున్నారు. దివ్యాంగ టీచర్ అయిన తిప్పేస్వామి మాట్లాడుతూ.. రెస్పాన్సింగ్ కేరింగ్ సర్వేలో రిటర్న్ కోసం ఐదు దశలు ఉన్నాయని వివరించారు. దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరఫీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమల్లేశ్వరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## అత్తింటి వేధింపులపై ... పోలీసులకు ఫిర్యాదు చేసిన వివాహిత...!

**భర్తతోపాటు మరో ముగ్గురిపై కేసు నమోదు...!**

ధర్మవరం,మార్చి 26(ప్రభాతవార్త)

అత్తింటి వారి వేధింపులపై భర్తతో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు టూటౌన్ పోలీసులు తెలిపారు. టూటౌన్ పోలీసులుతెలిపిన వివరాల మేరకు.... పట్టణంలోని డీఎల్ఆర్ కాలనీకి చెందిన నవ్యజ్యోతిని భర్త ప్రశాంత్, అత్తహరియమ్మ, మామ లక్ష్మయ్య, ఆడపడచు హరితలు తరచూ చిన్నచిన్న సమస్యలతో వేదిస్తున్నారు. దీంతో నవ్యజ్యోతి బుధవారం పిర్యాదు చేయడంతో భర్తతోపాటు అత్త,మామ, ఆడపడచులపై కేసు నమోదు చేసినట్టు టూటౌన్ పోలీసులు తెలిపారు.

## గుడిబండలో సాధారణ సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

గుడిబండ మార్చి 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాధమ్మ ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ క్రమంలో ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులను సర్పంచ్ లు,ఎంపీటీసీలు కోరారు.ముఖ్యంగా వేసవికాలంలో విద్యుత్ సమస్యలు రైతులను,గ్రామ ప్రజలను వెంటాడుతున్నాయని తాగునీటి సరఫరాకు విద్యుత్ కొరత తీవ్రంగా వేధిస్తోందని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించలేకపోతున్నామని దీనిపై విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.అలాగే గుడిబండ నుండి రొళ్ల మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిలో ఫళారం గ్రామ సమీపంలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని గత కొన్ని సంవత్సరాలుగా మొరపెట్టుకున్న ఆర్అండ్ బి అధికారులు స్పందించలేదని వర్షాకాలంలో ప్రయాణికులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని కల్వర్టు నిర్మాణం చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గంగాధర్, జడ్పీటీసీ భూతరాజు, ఈవోఆర్డి నాగరాజు నాయక్, ఎంపిటిసి లు రత్నమ్మ, రామచంద్ర, రాజన్న, సుశీల,రవికుమార్,సురేష్, సర్పంచ్ లు యంజారేగౌడ్, రంగస్వామి,అశ్వత్, సతీష్ ,లక్ష్మీనారాయణ,ఆర్డబ్ల్యూఎస్ ఎఈ హరీష్,ఎఓ వీరనరేష్, విద్యుత్ ఎఈ విశ్వనాథం, హౌసింగ్ ఎఈ త్రిశూల్, పంచాయతీ రాజ్ ఎఈ సాయికుమార్, ఈసి లక్ష్మానాయక్, పంచాయతీ కార్యదర్శులు ప్రకాష్,అమరీష్, ధనలక్ష్మి, తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాలనీల సమస్యలను పరిష్కరించండి...!

**మున్సిపల్ కమీషనర్కు, సీఐటీయూ నాయకుల వినతి**

ధర్మవరం,మార్చి 26(ప్రభాతవార్త)



కమీషనర్కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పట్టణంలోని పలు కాలనీల్లో సమస్యలను పరిష్కరించాలని సీపీఎం, సీఐటీయూ నాయకులు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ విన్నవించారు. సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ హెచ్చాషా, సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణలు మాట్లాడుతూ...పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురం, మహాత్మాగాంధీకాలనీ, రాజశేఖరరెడ్డికాలనీ, ఎల్1.ఎల్2,ఎలొ,ఎల్4 కాలనీల్లో నీటి సమస్యతోపాటు విద్యుత్ సౌకర్యం, సీసీరోడ్లు తదతరసమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ఈ కాలనీలు ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు అవుతోందని, అయితే ఎన్ని ప్రభుత్వాలు మారిన కాలనీల సమస్యలు అలాగే ఉన్నాయే కానీ అధికారులు, ప్రజాప్రతినిదులు పట్టించుకోవడమే మానేశారన్నారు.రెండు రోజుల క్రితం తాగు నీటి కోసం ఎల్ 1 కాలనీ వాసులు రోడ్డెక్కి నిరసన చేసినప్పటికి సమస్య పరిష్కారంచేయలేదన్నారు. కాలనీలసమస్యలు పరిష్కరించకపోతే సీపీఎం పార్టీఆధ్వర్యంలో ప్రజలను కలుపుకుని ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. కమిషనర్ను కలిసినవారిలో సీఐటీయూ..మండల కో ఆర్డినేటర్లు అయుబ్ఖాన్, ఎల్ ఆదినారాయణ, హైదర్వలీ, బత్తల కదిరప్ప, హరి,వెంకటస్వామి, ఖాదర్బా షా, రెడ్డప్పలు ఉన్నారు.

## రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ నిర్వహించిన ఏడిఏ యల్లప్ప

బ్రహ్మ సముద్రం.మార్చ్ 26. ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు

మండల పరిధిలోని సంతేకొండ పురం రైతు సేవ కేంద్రంను ఎడిఎ యల్లప్ప మండల వ్యవసాయ అధికారి సరిత ఏపిఎఫ్అర్ (ఆంధ్ర ప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ)నమోదు తనిఖీ చేశారు. రైతు విశిష్ట సంఖ్య నమోదు ఆఖరి తేదీ 29032025 కావున రైతులు అందరూ నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.కేంద్ర రాష్ట ప్రభుత్వ వ్యవసాయ పథకాలు పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ,పంటల భీమా ,మద్దతు ధర, సబ్సిడీ స్కీమ్ లు వంటి పథకాలకు అర్హులు కావాలి వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి అని తెలియజేయడం జరిగింది. బుధవారం వరకు బ్రాహ్మ సముద్రం మండలం లో10700 రైతులకు గాను 2633 రైతులు మాత్రమే నమోదు చేసుకున్నారు . కావున మిగిలిన రైతులు అందరూ పాస్ బుక్ ఆధార్ కార్డు ఆధార్ లింక్ అయిన మొబైల్ తీస్కుని వచ్చి నమోదు చేస్కోవలసింది గా తెలియజేయడం జరిగింది ఈ కార్య క్రమంలో ఎడిఎ యల్లప్ప మండల.వ్యవసాయ అధికారి సరిత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ముద్దలాపురం గ్రామానికి తీరనున్న త్రాగు నీటిసమస్య

బ్రహ్మసముద్రం, మార్చ్26 ప్రభాతవార్త


ముద్దలాపురంలో బోర్ వేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కన్నీపల్లి పంచాయతీ ముద్దాలవురం గ్రామము నందు గత కొన్ని నెలలుగా త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉండింది వేసవిలో గ్రామ ములో త్రాగునీటి సమస్య పై అధికారులు స్పందించి ఈ దినం సర్పంచ్ గంగమ్మ ఆధ్వర్యంలో బోరు వేయడం జరిగింది.ఇందులో సమృద్ధిగా రెండు ఇంచుల నీరు పడడం తో గ్రామస్తులు సంతోషం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలోపంచాయతి కార్యదర్శి యోగేష్.ఇంజినీరింగ్ అసిస్టెంట్ తిరుపతయ్య.మల్లేష్.టిడిపి నాయకులు బోయ శివ.మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఐటియులో చేరిన ఆర్టీసీ హమాలీలు

గుంతకల్లు, మార్చి 26 ప్రభాతవార్త


సిఐటియులో చేరిన ఆర్టీసీ హమాలీలు

ఆర్టీసీ హమాలీలుగా పనిచేస్తున్న 15 మంది కార్మికులు బుధ వారం సిఐటి యులో చేరారు.ఈ సందర్బంగా సిఐటియు జిల్లా నాయకులు బి శ్రీనివాసులు వారికి కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులకోసం ఉద్యమిస్తామన్నారు. ప్రధానంగా కార్మికులకు గుర్తింపు కార్డులు,భీమా సౌకర్యం,కూలి రేట్లు పెంచేవిధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామన్నారు. అలాగే సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి హమాలీలకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు.కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు,నాయకులు మారుతి ప్రసాద్, మల్లికార్జున,రాజేష్,వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా సభ్యత్వ కార్డులను పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ చంద్రప్ప

మడకశిర మార్చి 26 ప్రభాతవార్త:


సభ్యత్వ కార్డులను పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ చంద్రప్ప

మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనమండలి సభ్యులు గుండమల తిప్పే స్వామి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కెఎస్ఎస్ కార్యక్రమం మరియు కే.గుండుమల గ్రామపంచాయతీ నందు 8 వవార్డు, 9వవార్డు, 10వవార్డు, 11వవార్డు ల యందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులను కె.గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ సర్పంచ్ జి.ఆర్. రంగనాథ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దొరస్వామి కోతులగుట్ట వార్డ్ మెంబర్ రాధా రమణ డీలర్లు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సరైన జాగ్రత్తలు పాటించకుంటే వడదెబ్బ గురికాక తప్పదు

### -అవగాహన కార్యక్రమంలో రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పావని

ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త


రాకెట్లలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యాధికారిణి డాక్టర్ పావని

ఎండలో తిరిగే సమయంలో సరైన జాగ్రత్తలు పాటించకుంటే వడదెబ్బకు గురికాక తప్పదని రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పావని అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో బుధవారం ప్రజలకు వడదెబ్బపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ, సీహెచ్‌వో నాగరంగయ్య మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రత రోజు రోజుకూ పెరుగుతున్న దృష్ట్యా వీలైనంతమేర ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో తిరగకపోవడం మంచిదన్నారు. ఎక్కడికైనా వెళ్లాల్సివస్తే వెంట నీటిని తీసుకెళ్లాలని, కాళ్లకు చెప్పులు ధరించాలని, తలకు టోపీ లేదా తలపాగా, గొడుగు రక్షణ పొందాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ నల్లటి దస్తులు ధరించరాదన్నారు. ఎక్కువ సమయం ఎండలో పనిచేసిన సమయంలో తలనొప్పి, తలతిరగడం, నీరసం, జ్వరం, నాలుక ఎండిపోవడం, స్పృహ కోల్పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలన్నారు. అనంతరం ప్రజలకు వడదెబ్బకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ జి.శేఖర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేత్రదానంతో మరణించి కూడా జీవించాడు..!

### -రోడ్డు ప్రమాద మృతుడు మదమంచి రాఘవేంద్ర నేత్రదానం

ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త





రోడ్డు ప్రమాదంలో మరణించిన మరణించిన మదమంచి రాఘవేంద్ర ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ జారీ చేసిన సర్టిఫికేట్

నేత్రదానం చేసి మరణించి కూడా ఇద్దరికి కంటి చూపునూ ప్రసాదిస్తూ జీవించాడు మదమంచి రాఘువేంద్ర. మంగళవారం రాత్రి కూడేరు మండలం గొట్కూరు గ్రామంవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామానికి చెందిన మదమంచి రాఘువేంద్ర మరణించిన విషయం తెలిసిందే. ఆయన ఇదివరకే తన నేత్రాలను ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు దానం చేసి ఉండటంతో బుధవారం ఉదయం జిల్లా కేంద్రం అనంతపురంకు వచ్చిన రామాయమ్మ ఇంటర్నేషనల్ ఐ బ్యాంకు వైద్యుల బృందం రాఘువేంద్ర నేత్రాలను సేకరించి కుటుంబ సభ్యులకు సర్టిఫికేట్‌ను అందించారు. నేత్రదానం ఎంతో గొప్పదని మరణించిన తరువాత కళ్లులేని వారికి చూపును ప్రసాధించవచ్చని మదమంచి రాఘువేంద్ర ఎంతో గొప్పపని చేశారని అన్నారు.

## వివక్ష వద్దు..అడ, మగ ఇద్దరూ సమానమే

### -అవగాహన కార్యక్రమంలో చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్

ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ మల్లెల జగదీష్

ఆడ, మగ ఇద్దరూ సమానమే నని అడ పిల్లల పట్ల వివక్ష చూపడటం అనాగరికమని సర్పంచ్ మల్లెల జగదీష్ అన్నారు. వజ్రకరూరు మండల పరిధిలోని చాబాల గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామంలో లింగ వివక్షత నిర్యూలనపై బుధవారం అవగాహన కార్యక్రమం జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా సర్పంచ్ మల్లెల జగదీష్ మాట్లాడుతూ మగ పిల్లలతోపాటు అడ పిల్లలను బాగా చదివిస్తే వారు ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లోనూ రాణిస్తారన్నారు. దేశానికి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే, తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ, వీర నారి ఝాన్సీ లక్ష్మిబాయి లాంటి వారి గూర్చి తెలుసుకొని తమ బిడ్డలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్, ఎంపీహెచ్‌ఈవో విజయ్‌కుమార్, సీహెచ్‌వో పావనికుమారి, ఏఎన్ఎం ఇందిరమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం

### -ఎస్సీ వర్గీకరణ అమలుకు అసెంబ్లీలో తీర్మానం చేయడంపై ఎంఆర్‌పీఎస్ హర్షం

ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త


ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహిస్తున్న దండోరా నాయకులు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాన్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (దండోరా) నాయకులు బుధవారం పట్టణంలోని స్థానిక క్లాక్ టవర్ కూడలిలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రాజు మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం 1994 సంవత్సరం జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో 22 మందితో యువకులతో ప్రారంభమైన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం నేడు ఫలప్రదం అయిందన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మాణం చేయడం సంతోషకరమన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం నారా చంద్రబాబునాయుడు 2002 నుండి 2004 వరకు వర్గీకరణను అమలు చేయగా 50వేల మంది మాదిగలు ఉద్యోగాలు పొందారన్నారు. ఇప్పుడు మళ్లీ ఆయన ఆధ్వర్యంలో వర్గీకరణ అమలు జరుగనుండటంతో మాదిగలకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు లభించి అభివృద్ధి చెందడానికి మార్గం సుగుమం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీనుగ రమేష్‌బాబు, గంగరాజు, శివ, ఓబులేసు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో మే 15 నుంచి 18 వరకు ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు

### -లోగో ఆవిష్కరణలో సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్‌కుమార్, జిల్లా అధ్యక్షులు కొట్రేష్

ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త


ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల లోగో ఆవిష్కరిస్తున్న దృశ్యం

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 17వ జాతీయ మహాసభలు మే నెల 15వ తేదీ నుండి 18 వరకు నాలుగు రోజుల పాటు తిరుపతిలో జరుగుతాయని సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్‌కుమార్, జిల్లా అధ్యక్షులు కొట్రేష్ తెలిపారు. పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో బుధవారం వారు సీపీఐ నాయకులతో కలిసి జాతీయ మహాసభల లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ మహాసభలకు దేశ నలుమూలల నుండి ఏఐవైఎఫ్ ప్రతినిధులతోపాటు జాతీయ నాయకత్వం పాల్గొంటుందన్నారు. యువతను చైతన్యపర్చడం, యువతలో సామాజిక స్పృహను పెంచడమే మహాసభల ప్రధాన లక్ష్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం యువజన వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని వాపోయారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన నిరుద్యోగ భృతి అమలు, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడంలో జాప్యం చేస్తోందని వాపోయారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ నియోజకవర్గ మాజీ కార్యదర్శి రామాంజినేయులు, సీనియర్ నాయకులు గెన్నె మల్లేష్, సుల్తాన్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మురళి, జిల్లా సమితి సభ్యులు నాగయ్య, ఉరవకొండ కార్యదర్శి నవీన్‌బాబు, కోశాధికారి వేణు, పందు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

### -వందలాది రోగులకు అత్యాధునిక పరీక్షలు, ఉచితంగా మందుల పంపిణీ -ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్‌కుమార్

ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త


గుండె వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకొంటున్న ఎస్ఐ పి.జనార్ధననాయుడు

సీపీఐ అనుబంధ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో పట్టణంలోని గవిమఠం ఆవరణంలో అనంతపురానికి చెందిన కిమ్స్ సవేరా ఆసుపత్రి సౌజన్యంతో బుధవారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. గొప్ప స్వతంత్ర సమరయోధులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతిని పురస్కరించుకొని ఈ శిబిరం నిర్వహించి వారి చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు.గుండె వైద్యశిబిరంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వివిధ రకాల గుండె సంబంధ సమస్యలతో బాధపడుతున్న రోగులకు జి.ఆర్.బి.ఎస్, బీపీ,షుగర్, ఈసీజీ, 2డిఎకో పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అంతకుముందు జరిగిన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్రఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్, జిల్లా అధ్యక్షులు కొట్రేష్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడంవల్ల చిన్న పెద్ద అన్న తేడా లేకుండా అనేకమంది గుండెసంబంధ వ్యాధులబారిన పడుతుండగా కొందరు చిన్న వయసులోనే మరణిస్తున్నారన్నారు. గుండె వైద్యం ఖరీదైందని, వ్యాధి నిర్ధారణ పరీక్షలు సైతం చేయించుకోలేని పరిస్థితుల్లో అనేక మంది ఉన్నారని అందుకే ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని చోట్ల వైద్య శిబిరాలు నిర్వహించడానికి కృషి చేస్తామన్నారు. ఎస్ఐ పి.జనార్ధననాయుడు మాట్లాడుతూ ఉద్యమాలతోపాటు ఏఐవైఎఫ్ వైద్య శిబిరాలు నిర్వహిస్తుండటం అభినందించదగ్గ విషయమన్నారు. వైద్య శిబిరంలో వైద్యులు వందలాది మంది రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రామ్‌కుమార్, డాక్టర్ రాజశేఖర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మురళి, జిల్లా సమితి సభ్యులు నాగయ్య, ఉరవకొండ కార్యదర్శి నవీన్‌బాబు, కోశాధికారి వేణు, నాయకులు పందు, సతీష్, సీపీఐ నాయకులు కాసుల రామాంజినేయులు, గెన్నే మల్లేసి, వ జ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ పాఠశాలలో సీటు సాధించిన సింగాడి సింధు భార్గవి

### -అభినందించిన నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్

ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త


లేపాక్షి నవోదయ పాఠశాలలో సీటు సాధించిన సింగాడి సింధు భార్గవి

ఉరవకొండ పట్టణానికి చెందిన స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న సింగాడి సింధు భార్గవి లేపాక్షి నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో సీటు సాధించిందని విద్యార్థినికు శిక్షణ ఇచ్చిన నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ బుధవారం తెలిపారు. విద్యార్థిని సింగాడి సింధు భార్గవి గత రెండు సంవత్సరాల నుండి నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత నవోదయ శిక్షణా శిబిరంలో శిక్షణ పొందిందన్నారు. విద్యార్థిని తండ్రి భాస్కర్ విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకెండరీ గ్రేడ్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థిని సింగాడి సింధు భార్గవి నవోయ విద్యాలయంలో సీటు సాధించడం గర్వకారణమంటూ తాటికొండ వెంకట్ విద్యార్థినికు శుభాకాంక్షలు తెలిపారు.

## త్రైత సిద్ధాంత విశ్వావసునామ సంవత్సరం క్యాలెండర్ల ఆవిష్కరణ

### -త్రైత సిద్ధాంత సేవా సమితి ఇందూ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కార్యక్రమం

ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త




త్రైత సిద్ధాంత విశ్వావసునామ సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న తహాశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, యుపీఎస్ సీఐ బి.మహానంది, దృశ్యాలు

త్రైత సిద్ధాంత విశ్వావసునామ సంవత్సరం త్రైతశకం 47వ సంవత్సరం తెలుగు ఉగాది క్యాలెండర్లను బుధవారం తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, యుపీఎస్ సీఐ బి.మహానంది, ఆర్టీసీ డిపో మేనేజర్ అంపన్న ఆయా కార్యాలయాల్లో వేరు వేరుగా ఆవిష్కరించారు. త్రైత సిద్ధాంత సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఉరవకొండ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో క్యాలెండర్ల ఆవిష్కరణ అనంతరం ఆయా కార్యాలయాల్లో సిబ్బందికి వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉరవకొండ కమిటీ అధ్యక్షులు రామాంజినేయులు మాట్లాడుతూ ఆచార్య ప్రబోధానంత యోగీశ్వరులు రచించిన జ్ఞాన తెలుగు కాల సూచికలో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యేలా రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాలు, విష్ణు, శివ, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డాబాలు, హోటళ్లలో మద్యం వినియోగంపై పోలీసులు దాడులు

### జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఆకస్మిక తనిఖీలు

అనంతపురం కలెక్టరేట్ మార్చి 26 ప్రభాతవార్త



తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం జిల్లాలోని డాబాలు, హోటళ్లలో అక్రమంగా మద్యం వినియోగించకుండా పోలీసులు దాడులు నిర్వహించారు. డాబాల్లో మద్యం విక్రయించడం, అనుమతించడం నిషేధం. ఈనేపథ్యంలో జిల్లాలో ఎక్కడా కూడా డాబాల్లో మద్యం వినియోగానికి అనుమతి లేకుండా జిల్లా ఎస్పీ పి జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు ఆయా ప్రాంతాల్లోని డాబాలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఎవరైనా డాబాలలో మందు అమ్మడం కానీ మద్యం వాడడం కానీ కనపడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని డాబా యజమానులకు పోలీసులు హెచ్చరించారు.

## గొడవలు సృష్టించాలని చూస్తే కఠినచర్యలు తప్పవు

### - జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి, మార్చి 26, ప్రభాతవార్త

జిల్లాలో గురువారం జరుగునున్న ఎంపీపీ , ఉపసర్పంచ్ స్థానాలకు జరుగునున్న ఎన్నికల్లో గొడవలు అల్లర్లు సృష్టించాలని చూస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వి.రత్న హెచ్చరించారు. శ్రీ సత్య సాయి జిల్లాలో మూడు ఎంపీపీలు, రెండు ఉపసర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు ఈ నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికల నిష్పక్షపాతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో రామగిరి , రొద్దం , గాండ్లపెంట ఎంపీపీ స్థానాలు, పెనుగొండ నియోజకవర్గం లోని రాంపురం , మడకసిర నియోజకవర్గంలోని కళ్ళు మర్రి ఉప సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని , ఈ ఎన్నికల సమయంలో 30 యాక్ట్ అమలులో ఉంటుందని, 144 సెక్షన్ అమలు పరచడం జరుగుతుందన్నారు. నిరంతరం సీసీ కెమెరాలు డ్రోన్ల తో నిఘా ఉంటుందన్నారు. ఎన్నికల నిబంధన ఉల్లంఘిస్తే ,అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అందరూ సహకరించాలని ఎస్పీ కోరారు.

## నేడు ఉప సర్పంచ్ ఎన్నికలు

శ్రీ సత్య సాయి జిల్లా, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని మడకశిర నియోజకవర్గంలోని కల్లు మర్రి, పెనుగొండ నియోజకవర్గం లోని రాంపురం గ్రామపంచాయతీలో ఉపసర్పంచ్‌ల ఎన్నికలను ఈనెల 27వతేదీ గురువారం నిర్వహించనున్నట్లు డిపిఓ సమత తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు ఆయా గ్రామ పంచాయతీల నందు ఎన్నికలు ఎన్నికల ప్రొసీడింగ్ అధికారి అయినా ఈఓఆర్డి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

## జిందాల్ సంజీవని ఆసుపత్రిలో మదర్ అండ్ చైల్డ్ కేర్ యూనిట్ ప్రారంభం

బళ్లారి, మార్చి26, ప్రభాతవార్త;



జిందాల్ స్టీల్ ప్లాంట్‌లోని సంజీవని ఆసుపత్రిలో తల్లి, బిడ్డల కేర్ యూనిట్‌ను ప్రారంభించినప్పటి దృశ్యం

తోరణగల్‌లోని జిందాల్ స్టీల్ ప్లాంటులో గల సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఎప్సిలాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల్లి-బిడ్డల సంరక్షణ కేంద్రాన్ని ఎప్సిలాన్ సంస్థ డైరెక్టర్ విక్రమ్ అండ్ ప్రారంభించారు. ప్రతి సంవత్సరం 4500 స్త్రీలు, పిల్లల కోసం చికిత్సా కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎప్సిలాన్ కార్బన్ ప్రయివేట్ లిమిటెడ్ కింద నెలకొల్పిన ఎప్సిలాన్ ఫౌండేషన్ జిందాల్ సంజీవని ఆసుపత్రిలో 26 పడకల మదర్ అండ్ చైల్డ్ కేర్ యూనిట్‌ను అత్యాధునిక సౌలభ్యాలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇదొక విశేషమైన ప్రసూతి ఆపరేషన్ థియేటర్‌గా ఉంటుందని, 10 పడకల ప్రశూతి వార్డు, 6 పడకల పసికందుల తీవ్ర నిఘా యూనిట్, 10 పడకల శిశువుల పీఐసీయూ యూనిట్ ఉంటుందని, దీనిని 30 పడకల వరకు విస్తరించే సౌలభ్యాన్ని కల్పించినట్లు చెప్పారు. ఇందులో యేటా 1500 సురక్షత ప్రసవాలు, 1000 పసికందుల ప్రాణాలు కాపాడేందుకు వీలుగా 2 వేలు శిశువులకు చికిత్స కల్పించే లక్ష్యం పెట్టుకున్నట్లు, విశేషంగా 6 కాలిన గాయాల ప్రసూతి యూనిట్ కూడా ఇందులో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిరంతరం రెగ్యులర్ ప్లాస్టిక్ సర్జన్ విధులు నిర్వహిస్తారని, ఈ సేవను సార్వజనికులకు ఏప్రిల్ నెల నుంచి ప్రారంభిస్తామని, ప్రతి సంవత్సరం ఈ యూనిట్ నుంచి కాలిన గాయాల శిశు రోగులకు చికిత్స అందించే సామర్యం కలిగి ఉన్నదన్నారు. ప్రస్తుతం జిందాల్ ఆసుపత్రి 150 పడకల సామర్థ్యం కలిగి ఉంది. జిందాల్ టౌన్‌షిప్ విజయనగరలో గత 15 సంవత్సరాలూ ఆరోగ్య సౌలభ్యాలు కల్పిస్తూ వచ్చినట్లు, ఈసేవ 30 కి.మీ. పరిధిలో 150కి పైగా గ్రామాలు, సముదాయాలకు ఆరోగ్య రంగంలో సేవలు అందించడం జరుగుతున్నదన్నారు. ఈ ప్రత్యేక యూనిట్ సేవలను జిందాల్ ఆసుపత్రి సేవలు మహిళలు, పిల్లలకు ఉత్తమ రీతిలో నాణ్యతగా కూడినవిగా ఉన్నట్లు విక్రమ్ హండా వివరించారు. ఈ సందర్భంలో జిందాల్ స్టీల్ ప్లాంట్ అధికారులు, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

## యువతరం దుర్వ్యసనాలకు గురిగాకుండా ఆదర్శ జీవనం గడపాలి

బళ్లారి, మార్చి26, ప్రభాతవార్త;


మద్యం-మాదకద్రవ్యాల దుష్పరిణామాలు అంశంపై విద్యార్థుల కార్యక్రమంలో ప్రసంగిస్తున్న డీహెచ్‌ఓ డా.వై.రమేష్‌బాబు

యువతీ, యువకులు మద్యం, మాదకద్రవ్యాలకు బలిగాకుండా ఉత్తమ ఆదర్శ జీవనం రూపొందించుకోవాలని సరళాదేవీ సతీష్‌చంద్ర అగర్వాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ప్రహ్లాద్ చౌదరి విలువ్యనిచ్చారు. కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన మద్యం-మాదకద్రవ్యాల దుష్పరిణామాలు అనే అంశంపై చర్చా సదస్సు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థి జీవనం పువ్వులాంటి అందమైన సుందర జీవితమని, ఇటీవలి రోజుల్లో డ్రగ్స్, మద్యం తదితర అలవాట్లకు విద్యార్థులు గురవుతుండడం ఆందోళనకర విషయమని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థులు దుర్వ్యసనాలకు లోనుగాకుండా విద్యాభ్యాసం వైపే దృష్టి సారించాలని, తమ ఇంటి చుట్టుపక్కల ఎవరైనా డ్రగ్స్ బానిసలు కనిపిస్తే ఆరోగ్యశాఖ సంబంధిత కార్యాలయాలకు సమాచారం అందజేయాలని, దీనివల్ల వారిని ఆ వ్యసనం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు దోహద పడుతుందన్నారు. డీహెచ్ఓ డా.వై.రమేష్‌బాబు మాట్లాడుతూ 16-22 యేళ్లలోపు యువకులు హెచ్చుగా మాదకద్రవ్యాలకు అలవాటు పడుతుండడం ఆందోళనకరమని, ప్రస్తుతం 55 శాతం ఈ వయస్సు గల పిల్లలు డ్రగ్స్ బానిసలుగా తయారవుతుండడం ఆందోళనకరమని పేర్కొన్నారు. యువకులు మొబైల్ ఫోన్‌లకు దాసోహంకాకూడదని, చలనచిత్రాలు కూడా వినోదాత్మక దృష్టితో చూడాలని మంచి సందేశం మాత్రం ఎన్నుకోవాలని, చెడు అలవాట్లను ఒకరి నుంచి అనుకరణ చేయకూడదని విద్యార్థులకు హితబోధ చేశారు. విద్యార్థులు లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకు నడవాలని, తమ ప్రతిభను తెలుసుకోవాలని, దేశ భవిష్యత్ నేటి యువ సముదాయంపైనే ఉన్నదని చెప్పారు. ఇదే సందర్భంలో వేదికపై పాల్గొన్న ప్రముఖులు జాతీయ టెలి మానసిక ఆరోగ్య కార్యక్రమం కింద టెలిమనస్ పేరిట 14416 ఉచిత హెల్ప్‌లైన్ నంబర్ ప్రచారం పోస్టర్‌లను విడుదల చేశారు. కళాశాల ఎన్ఎస్ కార్యక్రమం అధికారి ప్రొఫెసర్ బి.రామస్వామి కార్యక్రమం గురించి మాట్లాడారు. జిల్లా కుష్టురోగ నిర్మూలనాధికారి డా.వీరేంద్రకుమార్, జిల్లా ఆరోగ్యశిక్షణాధికారి ఈశ్వర్‌దాసప్ప నవర్, వార్తా సార్వజనిక సంపర్కశాఖ ఎఫ్‌డీఏ వి.సి.గురురాజ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

